క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో వల్లభనారాయణ స్వామికి పూజలు



రాంబిల్లి: దిమిలి వల్లభ నారాయణస్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత వల్లభనారాయణస్వామి వారిని నూతన వస్త్రాలు, పుష్పాలతో అలంకరించి అర్చకులు రామచంద్రాచార్యులు ప్రత్యేక పూజ లు చేశారు. భక్తులకుతీర్థప్రసాదాలుఅందజేశారు.

వైకుంఠ ద్వార దర్శనానికి ఏర్పాట్లు



వైకుంఠ ద్వార దర్శన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మునగపాక: మండలంలోని నాగులాపల్లి సీతారాముల ఆలయంలో సోమవారం నిర్వహించే వైకుంఠ ద్వార దర్శనానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆలయ ట్రస్టీ మళ్ల బాబూరావు తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను మహిళా భక్తులతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ పూజా కార్యక్రమాలు రాత్రి వరకు కొనసాగుతాయన్నారు.

చోడపల్లిలో వస్త్రాల పంపిణీ



వస్త్రాలు అందజేస్తున్న పాస్టర్ రాజశేఖర్

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని చోడపల్లిలోని క్రీస్తు మందిరం పాస్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం వస్త్రాలు పంపిణీ చేశారు. బేడ, బుంగళ కాలనీకి చెందిన 40 మందికి రాజశేఖర్ వస్త్రాలు అందజేశారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలని మంత్రికి వినతి



మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు వినతి పత్రం అందజేస్తున్న పూడిమడక ఎంపీటీసీలు

అచ్యుతాపురం(అనకాపల్లి): రాష్ట్రంలో పెద్ద మత్స్యకార గ్రామాల్లో ఒకటైన పూడిమడకలో తాగు నీటి సమస్యను పరిష్కరించాలని మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను పూడిమడకకు చెందిన ఎంపీటీసీలు వాసుపల్లి శ్రీనివాసరావు, పోలవరపు పారునాయుడు,మేరుగు అప్పలనాయుడు కోరారు. ఈ మేరకు వారు శనివారం మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. దీనిపై మంత్రి గుడివాడ అమర్‌నాథ్ సానుకూలంగా స్పందించారు.

బీజేపీ నేత పి.వి. చలపతిరావు మృతికి సంతాపం

అచ్యుతాపురం(అనకాపల్లి): ఉత్తరాంధ్ర బీజేపీ ఎమ్మెల్సీ పి.వి.ఎన్. మాధవ్ తండ్రి పి.వి.చలపతిరావు మృతి పట్ల బీజేపీ నేతలు ఓ ప్రకటనలో సంతాపం తెలిపారు. యలమంచిలి బీజేపీ కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు, పూడిమడ క బీజేపీ నేత మేరుగు కాసుబాబు తమ సంతాపం వ్యక్తంచేస్తూప్రకటన విడుదల చేశారు.

నేడు కొత్తరేవుపోలవరంలో పింఛన్ల పంపిణీ

ఎస్.రాయవరం: మండలంలోని కొత్తరేవుపోలవరం గ్రామంలో కొత్త పింఛన్లను ఎమ్మెల్యే గొల్ల బాబూరావు సోమవారం పంపిణీ చేయనున్నట్టు ఎంపీడీవో రామచంద్రమూర్తి తెలిపారు. మండలంలో 263 మందికి నూతనంగా పింఛన్లు మంజూరైనట్టు ఆయన చెప్పారు.

రేవుపోలవరంలో గడపగడపకు మనప్రభుత్వం నేడు

రేవుపోలవరం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గొల్లబాబూరావు సోమవారం నిర్వహించనున్నట్టు చెప్పారు. అన్ని శాఖల అధికారులు ,సచివాలయ సిబ్బంది విధిగా హాజరు కావాలన్నారు.

విరబూసిన బోసి నవ్వులు

న్యూ ఇయర్ ప్రారంభ వేళ పెరిగిన మొత్తంతో పింఛన్ల పంపిణీ పండగ వాతావరణంలో సాగింది. అవ్వాతాతలకు హ్యాపీ న్యూఇయర్ చెబుతూ వలంటీర్లు, ప్రజాప్రతినిధులు పింఛన్ల సొమ్ము అందజేశారు. పింఛన్‌దారుల్లో ఆనందం వెల్లివిరిసింది. కొత్త సంవత్సరం కానుకగా ఈ నెల నుంచి ఒక్కో లబ్ధిదారునికి రూ. 250 అదనంగా పెంచి మొత్తం రూ. 2,750 చొప్పున పింఛన్ పంపిణీ చేయడంతో సంతోషం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక రూ.2 వేలు పింఛన్‌ను దశలవారీగా పెంచుతామని ఎన్నికల ముందు జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఆ మేరకు తాజాగా మూడో విడత పెంచారు. ఆదివారం వేకువజాము నుంచే గ్రామ వలంటీర్లు పంపిణీ చేశారు.

- పింఛన్ దారుల్లో ఆనందోత్సాహాలు
- పండగ వాతావరణంలో పంపిణీ
- సీఎం చిత్రపటాలకు క్షీరాభిషేకాలు



మునగపాకలో పింఛన్ అందజేస్తున్న జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ



గొల్లలపాలెంలో వృద్ధురాలికి పింఛన్ అందజేస్తున్న జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు నర్మాల కుమార్



పెదగుమ్ములూరులో వలంటీర్‌తో కలిసి పింఛన్ నగదు అందజేస్తున్న మణిరాజు



నక్కపల్లిలో వైఎస్సార్ విగ్రహం వద్ద పింఛను పంపిణీ చేస్తున్న వీసం రామకృష్ణ



పొలాని వెళ్ల రైతుకు పింఛన్ అందిస్తున్న వలంటీర్ యమున



కె.వెంకటాపురంలో పింఛను నగదు అందజేస్తున్న రమేష్

మునగపాక: మండల కేంద్రంలో జెడ్పీటీసీ సభ్యుడు పెంటకోట స్వామి సత్యనారాయణ లబ్ధిదారులకు పింఛన్ సొమ్ము అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిరసపల్లిలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి సర్పంచ్ మద్దాల ధనలక్ష్మి, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు క్షీరాభిషేకం చేశారు. ధనలక్ష్మి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్‌సీపీ విజయం సాధించి,జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావడం తథ్యమన్నారు. వైఎస్సార్‌సీపీ మండలకన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు,ఎంపీటీసీలు సూరిశెట్టి రాము,బోడకుర్తి గణేష్ తదితరులు మునగపాక పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు.

అచ్యుతాపురం(అనకాపల్లి): పింఛన్ పంపిణీ కార్యక్రమం ఆదివారం పండగ వాతావరణంలో నిర్వహించారు. జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు నర్మాల కుమార్... దోసూరు పంచాయతీ పరిధిలోని గొల్లలపాలెం వృద్ధురాలికి పింఛన్ అందజేశారు. పలు చోట్ల వలంటీర్లు, ప్రజా ప్రతినిధులు పింఛన్ పంపిణీ చేశారు. సర్పంచ్ పిన్నమరాజు వాసు ఆధ్వర్యంలో మల్లవరంలో సీఎం చిత్రపటానికి ఆదివారం పింఛన్‌దారులు క్షీరాభిషేకం చేశారు. అనంతరం లబ్ధిదారులకు ప్రజాప్రతినిధులు కొత్త పింఛన్ సొమ్ము అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సచివాలయ పరిధి కన్వీనర్ పిన్నమరాజు రాజీ, ఎంపీటీసీ రావి నాగలక్ష్మి, రావి శోభన్‌బాబు, ఎస్.వెంకటరమణ, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

రాంబిల్లి: పింఛన్ మొత్తం పెంపును హర్షిస్తూ మండలంలో పలు గ్రామాల్లో ఆదివారం సీఎం చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. దిమిలి సచివాలయంలో వైస్ ఎంపీపీ లక్ష్మీవడ్డికాసులు, సర్పంచ్ బంగారు చిలుకు, ఉప సర్పంచ్ నగిరెడ్డి మురళీకృష్ణ, పంచాయతీ కార్యదర్శి జి.రాజుబాబు, సచివాల సిబ్బంది, వలంటీర్లుతో కలిసి లబ్ధిదారులు.. క్షీరా భిషేకం నిర్వహించారు. గోకివాడలో సర్పంచ్ నీరుకొండ శారద, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎన్.వి. సూర్యనారాయణ, ఎంపీటీసీ అల్లవరపు బాబ్జి తదితరులు లబ్ధిదారులతో కలిసి వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. మామిడివాడలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ ఎం.అప్పలనర్స, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు నెట్టెం సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మోటూరు రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలి: సామాజిక పింఛన్ మొత్తాన్ని పెంచడాన్ని హర్షిస్తూ పలు చోట్ల సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటాలకు పింఛన్‌దారులు క్షీరాభిషేకం చేసి, తమ ఆనందం వ్యక్తం చేశారు. ఏటికొప్పాకలో జెడ్పీటీసీ సేనాపతి సంధ్యారాణి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. యలమంచిలి మున్సిపాలిటీ పరిధి పెదపల్లి గ్రామంలో కూడా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బొద్దపు యర్రయ్యదొర, సేనాపతి రాము,ఎంపీటీసీలు నగిరెడ్డి దేముడమ్మ,నగిరెడ్డి అమ్మాజీ అచ్చంనాయుడు, కరణం రవి,కౌన్సిలర్లు దాసరి కుమార్, అచ్యుతరావు,ప్రతాప్‌బాబు గొంతుమూర్తి నాగలక్ష్మి,మొల్లేటి ప్రసాద్,వేగి సత్యనారాయణ,ఇసరపు శ్రీను,జామి వెంకటరమణ తదితర్లు పాల్గొన్నారు.

నక్కపల్లి: స్థానిక వైఎస్సాసీపీ కార్యాలయం చెంత ఉన్న మహానేత వైఎస్సార్ విగ్రహం వద్ద జనవరి నెలనుంచి ప్రభుత్వం లబ్ధిదారులకు పెంచిన పింఛన్లను రాష్ట్ర కాపుకార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెలనుంచి లబ్ధిదారులకు రూ.2750 అందజేస్తున్నట్టు చెప్పారు. మండలానికి కొత్తగా 409 పింఛన్లు మంజూరయ్యాయన్నారు.ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ వీసంరాజు, పార్టీనాయకులు ముద్దా శ్రీను, కర్రిబాబ్జి, నానాజీ తదితరులు పాల్గొన్నారు. మండలంలో పలు గ్రామాల్లో పింఛన్ల పంపిణీ జరిగింది.

ఎస్.రాయవరం: మండలంలోని అన్ని గ్రామాల్లో కొత్త పింఛన్ల పంపిణీ ప్రారంభమైంది. పెదగుమ్ములూరులో వేకువజామునే పింఛన్లు పంపిణీ చేసినట్టు సచివాలయ పరిధి వైఎస్సార్‌సీపీ కన్వీనర్ చింతలపాటి మణిరాజు తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు వెలగా శ్రీను తదితరులు పాల్గొన్నారు. కొరుప్రోలు గ్రామంలో పొలంలో పనిచేస్తున్న రైతు వద్దకువెళ్లి వలంటీర్ యమున పింఛన్ అందజేశారు.

కోటవురట్ల: మండలంలో పింఛన్ల పంపిణీ పండగ వాతావరణంలో జరిగింది. కె.వెంకటాపురంలో కొత్తగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు కాళ్ల రత్నం, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పైల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న సిరసపల్లి సర్పంచ్ ధనలక్ష్మి



పెదపల్లిలో ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న గ్రామస్తులు, నాయకులు



ఏటికొప్పాకలో జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న జెడ్పీటీసీ సంధ్యారాణి రాము, స్థానికులు



దిమిలి సచివాలయంలో..



మల్లవరంలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న పింఛన్‌దారులు

హ్యాపీ హ్యాపీ న్యూ ఇయర్

- ఘనంగా న్యూ ఇయర్ సంబరాలు
- ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షల వెల్లువ



ఎంపీ డాక్టర్ సత్యవతికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీపీ జయలక్ష్మి,వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అచ్చియ్యనాయుడు



జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావుకు పూలమాల వేస్తున్న అభిమానులు



నక్కపల్లిలో వీసంకు శుభాకాంక్షలు తెలుపుతున్ననాయకులు



మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజుకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



ఎమ్మెల్యే కన్నబాబు రాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార వర్మకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



ఏపీ గవర కార్పొరేషన్ చైర్మన్ ప్రసాద్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, ఆయన కుమారుడు సాయికార్తికేయను గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు



ఎమ్మెల్యే రమణమూర్తిరాజుకు శుభాకాంక్షలు అందజేస్తున్న శ్రీనుబాబు, నాగరాజు తదితరులు

మునగపాక: మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మలకు పార్టీ శ్రేణులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ మళ్ల జయలక్ష్మి,జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు,మార్కెట్‌కమిటీ చైర్‌పర్సన్ పిల్లి కనకలక్ష్మి అప్పారావు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. మునగపాక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏపీ గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ నేతలు,పలుశాఖల అధికారులు ప్రసాద్‌కు పుష్పగుచ్ఛాలు అందజేశారు. అనకాపల్లి ఎంపీ డాక్టర్ సత్యవతికి మునగపాక మండలానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండల స్థాయి అధికారులు ఎంపీపీ జయలక్ష్మి,జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణలకు శుభాకాంక్షలుతెలిపారు.

అచ్యుతాపురం(అనకాపల్లి): నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబు రాజుకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని కొండకర్ల గెస్ట్ హౌస్ వద్ద ఎమ్మెల్యే కన్నబాబు రాజు, ఆయన తనయుడు, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార వర్మను నియోజకవర్గంలోని యలమంచిలి,రాంబిల్లి, అచ్యుతాపురం, మునగపాక మండలాలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి పుష్ప గుచ్ఛాలు అందజేశారు. అచ్యుతాపురం చర్చిలో నూతన సంవత్సర వేడుకలు శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చిన్నారుల నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఎస్.సన్యాసినాయుడు చేతుల మీదుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. చర్చి ఫాదర్ శ్యాం, సుజాత క్రీస్తు బోధనలు చేశారు.

రాంబిల్లి: మండలంలో నూతన సంవత్సర వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాల్లో కేక్‌లు కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఇళ్ల ముందు రంగవల్లులు వేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మకు ఎంపీపీ జి. శిరీషశ్రీనుబాబు, జెడ్పీటీసీ ధూళి నాగరాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పిన్నంరాజు కిషోర్‌తో పాటు పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్.రాయవరం:కొరుప్రోలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాయకరావుపేట, ఎస్.రాయవరం, నక్కపల్లి, కోటవురట్ల మండలాల నుంచి అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పుష్ప గుచ్ఛాలు, దుశ్శాలువాలు, గజమాలలతో ఎమ్మెల్యేను సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేసి, స్వీట్లు పంచారు.పెద్ద ఎత్తున వచ్చిన అభిమానులకు ఎమ్మెల్యే కుమారుడు గొల్ల సాయికార్తికేయ స్థానిక నాయకులతో కలిసి అల్పాహారం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా వ్యవసాయసలహామండలి అధ్యక్షుడు చిక్కాల రామారావు, మత్స్యకారసంఘ జిల్లా అధ్యక్షుడు మాతా గురునాథ్‌రావు, ఎస్.రాయవరం,పెనుగొల్లు పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జిలు అల్లాడ నాగరాజు, దోసపాత్రుని హనుమంతరావు,నాయకులు శ్రీపతిరాజు, సర్పంచ్‌లు కోశెట్టి వెంకటరమణ, మల్లేలోవరాజు,పలుశాఖల అధికారులు ఉన్నారు. ఎంపీపీ కోన లవలక్ష్మి, జెడ్పీటీసీ కాకర దేవి, గవర కార్పొరేషన్ డైరెక్టర్ కొణతాల ఉమాదేవికి న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో పాల్గొన్నవారిలో వైస్ ఎంపీపీ చోడిపల్లి అప్పన్న, వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్‌రావు,సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు కర్రి సత్యనారాయణ తదితరులున్నారు.

నక్కపల్లి: నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలను మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రకాపు కార్పొరేషన్ డైరెక్టర్, విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వీసం రామకృష్ణ ఇంటి వద్దకుముఖ్యనాయకులు, వివిధ శాఖ అధికారులు తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీటీసీ సభ్యులు గోసల కాసులమ్మ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం డీసీఎంఎస్ ఉపాధ్యక్షుడు మణిరాజు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పాపారావు,మాజీ ఎంపీటీసీ, వైస్‌ఎంపీపీలు వెలగా ఈశ్వర రావు, వీసంనానాజీ, సర్పంచ్‌లు సాదిరెడ్డి శ్రీను, బి.ఆనందరావు,తళ్ల రోహిణీభార్గవ్, సురేష్ వర్మ, నేతల రత్నకుమారి, వెదుళ్లరమణ,పి.శంకరరావు,కర్రి భవానీ రాజబాబు చందిన కొండలరావు, ఉపసర్పంచ్‌లు వేగేశ్న చంటి, వీసంరాజు, ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ పెంకుల రాజు, ఒడ్డిమెట్ట దేవస్థానం మాజీ చైర్మన్ దండుబలరామరాజు, ఎంపీటీసీలు తిరుపతిరావు, వీసందేవి,నిట్లగోవిందు, కొల్నాటి బుజ్జి,తోటసత్తిబాబు, మాజీ ఎంపీటీసీలు హరిబాబు ఉన్నారు. ఎంపీపీ ఏనుగుపల్లిరత్నం, జెడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మలకు పలువురు సర్పంచ్‌లు,ఎంపీటీసీలు, వివిధ ప్రభుత్వశాఖల అధికారులు, శుభాకాంక్షలు తెలిపారు.

దుప్పట్ల పంపిణీ

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఉద్దండపురం ఎస్సీకాలనీలోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సర్పంచ్ పాడగట్ల వెంకటేష్, ఎంపీటీసీ సభ్యుడు బచ్చలరాజు,మాజీఎంపీపీ బొల్లం బాబ్జి, మాజీసర్పంచ్ పాడగట్ల రమణ తదితరులు కేక్‌కట్ చేసి, క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 600 మందికి విందు భోజనం ఏర్పాటు చేశారు.ఉపసర్పంచ్ సన్యాసిరావు, కీర్తి గోవిందు, బొల్లం విష్ణు, కోమర్తి బాబూరావు,వేలంశెట్టి శ్రీను, పాస్టర్‌బీరా మాలాకి తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట: జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావుకు పలువురు నాయకులు, అభిమానులు పూల మాలలు వేసి, పుష్పగుచ్ఛాలు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీటీసీ లంక సూరిబాబుకు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబాకు, ఏఎంసీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనుకు పలువురు అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కోటవురట్ల: మాజీ ఎమ్మెల్సీ డి.వి. సూర్యనారాయణరాజు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్.ఎస్. సీతారామరాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ ఆర్.ఎస్.రామచంద్రరాజు ఇళ్ల వద్ద కార్యకర్తలు, నాయకులు సందడి చేసి, శుభాకాంక్షలు తెలిపారు. డి.వి. యువసేన గౌరవ అధ్యక్షుడు రాజగోపాలరాజుకు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్లు,డైరీల ఆవిష్కరణ



పీఆర్‌టీయూ క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యేతో ఉపాధ్యాయ సంఘ నాయకులు

ఎస్.రాయవరం: నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకుని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు పీఆర్‌టీయూ క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. పాయకరావుపేట నియోజకవర్గ పీఆర్‌టీయూ యూనియన్ ఉపాధ్యాయులు ఆదివారం కొరుప్రోలు క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకుని ఎమ్మెల్యేకు నూఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయ సంఘ పేరున ముద్రించిన క్యాలెండర్లను ఎమ్మెల్యే చేతులు మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈకార్యక్రమంలో పీఆర్‌టీయూ నక్కపల్లి మండల అధ్యక్షుడుతోడపు వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి ప్రగడ శివాజీ,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్‌కెభాషా,సీహెచ్ శ్రీను,జినాగదుర్గ,ఆర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



కోటవురట్లలో పీఆర్‌టీయూ క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో అప్పారావు, నాయకులు



ఓం శాంతి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కోటవురట్ల: స్థానిక మండల రీసోర్సు కేంద్రం వద్ద పీఆర్‌టీయూ 2023 సంవత్సర క్యాలెండర్‌ను ఎంఈవో పి.అప్పారావుఆవిష్కరించారు. సంఘం అధ్యక్షుడు అబ్దుల్లా, ప్రధాన కార్యదర్శి ప్రతాప్, నాయకులు హరికృష్ణ, డేవిడ్, శ్రీరామమూర్తి, అప్పారావు, గంగాధర్, రాజుబాబు, వి.వి.అప్పారావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఓం శాంతి క్యాలెండర్..

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని హరిపాలెం-అందలాపల్లిలో ఓం శాంతి నూతన క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అక్కయ్య మాధవి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం సబ్‌డివిజన్ కన్వీనర్ బి.వి రమణ, ఆవ నీటి సంఘం చైర్మన్ బుద్ధ వెంకట సత్యరాం, వార్డు మెంబర్ కాండ్రేగుల సూరి అప్పారావు, దేవి, సత్య పాల్గొన్నారు.